**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22-11-2017.**

## <u>హత్య కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2011వ సంవత్సరంలో **క్రైం.నెం.729/2011 సెక్షన్ 302, 304 (2) ఐ.పి.సి** కేసులో నిందితుడైన భాటీ సత్రాజి (61)కు ఈ రోజు అనగా ది.22.11.2017న 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడమైనది.

వివరాల్లోకి వెళితే.. భవానీపురం, గొల్లపూడి మైన్‌రోడ్డు ప్రక్కన వినాయక బోమ్మలు తయారు చేసి గుడారాలలో నివాసముండే సోలంకి మోహన్ (40)కు తన మామగారైన భాటి సత్రాజిను తన ఇంటికి ఇల్లరికం రమ్మని గత కొంత కాలంగా మోహన్ కుటుంభానికి మరియు సత్రాజి కుటుంభం మద్య గొడవలు జరుగుతుండగా ది.09.10.2011వ తేది రాత్రి 8.00 గంటలకు సోలంకి మోహన్‌ను తన మామాగారైన సత్రాజి మరియు తన బావ బాటి కేశరామ్‌లు ఇద్దరు కర్రలతో కొట్టడం వలన రక్తపు గాయాలతో ఉన్న మోహన్‌ను బందువులు విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ చేయగా మోహన్ చికిత్స పోందుతుండగా మరలా మెరుగైన చికిత్స కోసం గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళినారు చికిత్స పొందుతూ ది.14.10.2011వ తేదీన మోహన్ చనిపోయినాడు. చనిపోయిన మోహన్ తల్లి సోనీ ఇచ్చిన ఫిర్యాదుపై భవానీపురం ఇన్‌స్పెక్టర్ శ్రీ కెవివిఎన్‌వి. ప్రసాద్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన భాటీ సత్రాజి (61)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున శ్రీమతి కె.అచ్చమ్మ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 11 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీ ఎన్.రమేష్ బాబు గారు ఈ రోజు అనగా ది.22.11.2017న నిందితునకు 7సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడమైనది.

---xx---